విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శనివారం 13 సెప్టెంబర్ 2025

# ఎక్కడ విపత్తులు జరిగినా.. అక్కడ టీడీపీ సాయం ఉంటుంది

- ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ నేపాల్ నుంచి తెలుగువారిని తీసుకురావడమే
- ఇది మంత్రి నారా లోకేష్ చొరవ వలనే సాధ్యమైంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- నేపాల్ నుంచి అనంతపురం చేరుకున్న వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ
- మంత్రి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దగ్గుపాటి, బాధితులు



అనంతపురం,సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
అనంతపురం రాష్ట్రంలో ఎక్కడ విపత్తులు వచ్చినా వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుంటారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నేపాల్ లో చిక్కుకుపోయి.. సురక్షితంగా అనంతపురం చేరుకున్న మల్లికార్జున, శశికళ దంపతులను ఆయన పరామర్శించారు. ఈనెల 4న అనంతపురంకి చెందిన మల్లికార్జున, శశికళ దైవదర్శనం కోసం నేపాల్ వెళ్లారు. అయితే అక్కడ అల్లర్లలో చిక్కుకుపోయి భయంతో బిక్కు బిక్కు మంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలిచింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఏపీకి చెందిన అందర్నీ నేపాల్ నుంచి ప్రత్యేక విమానంలో తీసుకొచ్చారు. అనంతరం వారికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి స్వస్థలాలకు చేర్చారు. శుక్రవారం ఉదయం అనంతపురం చేరుకున్న మల్లికార్జున, శశికళను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పరామర్శించారు. వారికి మిఠాయిలు తినిపించారు. వారు కూడా సంతోషంగా ఎమ్మెల్యేకి మిఠాయిలు తినిపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అసలు బ్రతుకుతామా లేదా అన్న పరిస్థితి నుంచి మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటికి చేరుకున్నామని బాధితులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కర్నూలులో వరదలు వచ్చినప్పుడు, విజయవాడలో బుడమేరు వంక పొంగి పొర్లినప్పుడు, హుదూద్ తుఫాను వంటి సమయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో ఉండి యంత్రాంగాన్ని మొత్తం కదిలించి.. బాధితులకు సాయం చేసి.. విపత్తు నుంచి బయటపడేలా వ్యవహరించారన్నారు. గతంలో వరదలు వచ్చినా, విపత్తులు వచ్చినా జగన్మోహన్ రెడ్డి కాలు కూడా బయటపెట్టలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ వయసులో కూడా ప్రజల మధ్యనే ఉంటూ బాధితులకు అండగా నిలిచారని గుర్తు చేశారు.ఇప్పుడు అదే బాటలో మంత్రి నారా లోకేష్ పయనిస్తున్నారన్నారు. అనంతపురంలో ఎన్డీఏ పాలనలో తొలి అతి బహిరంగ పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నప్పటికీ నేపాల్ అల్లర్ల నేపథ్యంలో తెలుగువారి కోసం ఆయన ఆ సభకు కూడా హాజరు కాలేదన్నారు. ప్రత్యేకంగా ఆర్టిజిఎస్ సెంటర్ ఏర్పాటు చేసి నలుగురు మంత్రులతో అనునిత్యం నేపాల్ ప్రభుత్వంతో మాట్లాడి ఒక ప్రత్యేక విమానం ద్వారా మొత్తం 225 మందిని స్వస్థలాలకు తీసుకొచ్చారన్నారు. ఇందులో రాయలసీమ వారు నాలభై మంది ఉండగా.. అనంతపురం జిల్లాకు చెందినవారు 14 మంది ఉన్నారన్నారు. ఇటీవల గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని కూడా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని మన దేశానికి తీసుకొస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన ఇద్దర్ని సురక్షితంగా తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం రూరల్ సర్పంచ్ ఉదయ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎంపీటీసీ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ సూపర్ సక్సెస్ వెనుక.. మీరు పడ్డ 10రోజుల కష్టం ఉంది




అనంతపురం, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
సూపర్ సక్సెస్ వెనుక అర్బన్ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త, నాయకుడు 10రోజుల కష్టం ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రాష్ట్ర జిల్లా నగర కమిటీ నాయకులు, క్లస్టర్, కోక్లస్టర్ యూనిట్ ఇన్ ఛార్జిలతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతపురంలో సభ నిర్వహించాలని నిర్ణయించిన రోజు నుంచి సభ విజయవంతం అయినప్పటి వరకు జరిగిన పరిణామాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రస్తావించారు. వాస్తవంగా అనంతపురంలో రాష్ట్ర స్థాయి సభ అందునా మూడు పార్టీలతో కలిసి నిర్వహిస్తున్న తొలి సభ కావడంతో ఎలా జరుగుతుందోనన్న ఆందోళన ఉండేదన్నారు. అన్నికంటే ముఖ్యంగా నా ఆధ్వర్యంలో జరుగుతున్న సభ కావడంతో మరింత బాధ్యత పెంచిందన్నారు. కానీ ప్రతి నాయకుడు, కార్యకర్త దీనిని బాధ్యతగా తీసుకుని రెయింబవళ్లు కష్టపడ్డారన్నారు. పక్క నియోజకవర్గం నుంచి తాను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ ఆశీస్సులతో ఇక్కడికి వచ్చినప్పుడు కార్యకర్తలు, నాయకులు అక్కున చేర్చుకున్నారన్నారు. అనంత వెంకట్రామిరెడ్డి లాంటి ఒక సీనియర్ నాయకుని మీద పోటికి నిలబడితే.. ఏకంగా 23వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. ఆ తర్వాత తాను అనేక ఆటు పోట్లు ఎదుర్కొన్నానని.. కొందరు నాయకులకు చిన్న చిన్న స్పర్ధలు ఉన్నా సభ సమయం వచ్చే సరికి అంతా కలిసి పని చేశారన్నారు. ఈ సభ విజయవంతం చేసి మరోసారి నన్ని గెలిపించారన్నారు. ఈ సభ సక్సెస్ కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున ఫోన్లు చేసి అభినందిస్తున్నారన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ విజయవంతం చేసిన మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనన్నారు. మన దైనందిన కార్యక్రమాల్లో ఎన్నో అనుకుంటుంటాం.. అవన్నీ మనసులో పెట్టుకోకుండా ఎవరైనా సరే మీరు నా ప్రాణంతో సమానమని.. నాతో గొడవ పడి పని చేయించుకునే స్వేచ్ఛ మీకుందన్నారు. నా కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్నది మీరు మాత్రమేనన్నారు. మరో 15ఏళ్లు టీడీపీ అధికారంలో ఉంటుందని.. ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతపురం నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరోవైపు ఈ సభ విజయవంతం చేయడంలో పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, పత్రికా ప్రతినిధుల పాత్ర కూడా ఉందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్, మాజీ మేయర్ స్వరూప, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నగర కమిటీ నాయకులు, క్లస్టర్లు, కోక్లస్టర్లు, యూనిట్, కోయూనిట్ ఇంచార్జ్ లు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ జాతీయ వేదికకు సర్పంచ్ హనుమంతరెడ్డి కి ప్రత్యేక ఆహ్వానం

- పి.ఎన్ పురం గ్రామ పంచాయతీ గౌరవ ప్రతిష్ట ఢిల్లీకి
- పుష్కలంగా జల్ శక్తి మంత్రులతో శాఖ సహకారం
- ప్రభుత్వం పిలుపు మేరకు హస్తి నాకు బయలుదేరనన్న సర్పంచ్
- సర్పంచ్ హనుమంతరెడ్డికి (క్యూ సిఐ) అపూర్వ స్వాగతం

కూడేరు, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా, కూడేరు మండలానికి చెందిన పి. నారాయణపురం గ్రామ పంచాయతీ కి భారత ప్రభుత్వ (క్యూ సి ఐ) లో గొప్ప గౌరవం దక్కింది. దాంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమ్మతి హనుమంతరెడ్డి జల్ శక్తి మంత్రులతో శాఖ సహకారంతో సర్పంచ్ సంవాద్ జాతీయ నాణ్యతా మండలి సదస్సుకు ఆహ్వానించబడ్డారు.
క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, జల్ శక్తి మంత్రిత్వ శాఖ సహకారంతో సెప్టెంబర్ 15, 2025న ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఢిల్లీ (హస్తినా) లో జరుగుతున్న ఈ సదస్సులో
జల్ శక్తి మంత్రి శ్రీ సి.ఆర్. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. కాగా దేశవ్యాప్తంగా ఎంపికైన 75 మంది సర్పంచ్‌లలో ఒకరిగా ప్రత్యేకమైన గుర్తింపు పొందడమే కాకుండా భారత ప్రభుత్వ (క్యూ సి ఐ) పిలుపు మేరకు సర్పంచ్ కుమ్మత హనుమంత్ రెడ్డి ప్రతినిధ్యం వహించనున్నారు. (క్యూ సిఐ) తదుపరి డిజిటల్ ఆధునిక సాంకేతిక విజ్ఞానంలో సర్పంచ్ హనుమంత్ రెడ్డి నిర్ణయాలే భారత (క్యూ సిఐ ) కీలకంగా భావించింది.పి. నారాయణపురం గ్రామ పంచాయతీ శుద్ధ తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య చర్యలు, ప్రజల సహకారంతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వంటి రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించింది. గ్రామ అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, సమగ్ర పాలనలో చూపిన ముందడుగు కారణంగానే ఈ ప్రతిష్ఠాత్మక సమావేశానికి ఎంపికయ్యారు. సర్పంచు హనుమంతరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ వేదికపై మా గ్రామం పేరు ప్రతిధ్వనించడం నాకు ఎంతో గర్వకారణమని సర్పంచ్ అన్నారు. ఈ ప్రతిష్ట అంతా నా గ్రామ పంచాయతీ ప్రజల కే అంకితం అని అన్నారు.సర్పంచ్ పదవి లేకున్నా నా గ్రామ ప్రజలతో కలిసి మా గ్రామ సుస్థిర అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు




## "భారతీయ జనతా పార్టీలోకి అడుగుపెట్టిన టి.ఎం. అశ్వర్థ నారాయణ



ధర్మవరం, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గంలోని 25వ వార్డు పార్థసారథి నగర్%-%2కు చెందిన టి.ఎం. అశ్వర్థ నారాయణ, మేదర కుల నాయకులు, వారి మిత్రబృందం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ చేస్తున్న ప్రజా సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై శుక్రవారం బీజేపీలో చేరారు. వీరిని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు బీజేపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% "భారతీయ జనతా పార్టీలోకి అడుగుపెట్టిన టి.ఎం. అశ్వర్థ నారాయణ, మేదర కుల నాయకులు, సహచర బృందం అందరికీ మన ప్రియతమ నాయకులు, ధర్మవరం శాసనసభ్యుడు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాను" అన్నారు. అలాగే మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను హరీష్ బాబు వివరించారు. ఆయన మాట్లాడుతూ
ధర్మవరం పట్టణంలో జంతు జనన నియంత్రణ కోసం కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం,
ధర్మవరం రామ్‌నగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులతో ₹122.87 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం ప్రారంభించడం,
పట్టణ తాగునీటి సరఫరా ప్రాజెక్ట్ కోసం ₹2.54 కోట్లు మంజూరు చేయించడం,
స్థానిక నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక ఉచిత బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం, సెప్టెంబర్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం, శిక్షణ అందించడం,
నిరుపేదలకు ఉచిత మోకాళ్ల శస్త్రచికిత్సలు వైదేహి ఆసుపత్రి (బెంగళూరు) లో నిర్వహించడానికి సహకరించడం,
ధర్మవరం నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా సమస్య పరిష్కారానికి ₹104 కోట్ల ప్రణాళిక సిద్ధం చేసి, కునుతూరు, అప్పరచెర్వు గ్రామాల్లో కొత్త సబ్ స్టేషన్లు, ఫీడర్లు ప్రారంభించి 24/7 విద్యుత్ అందించడం,
ముదిగుబ్బలోని హంద్రీ-నీవా కాలువ ద్వారా 16 చెరువులకు నీరు చేరేలా కార్యక్రమాన్ని ప్రారంభించడం వంటి అనేక సంక్షేమ చర్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ చేపట్టారని వివరించారు.
కోవిడ్ సమయంలో ప్రభుత్వ మద్యం దుకాణాల స్టాక్ ను అక్రమంగా తన అనుచరుల బార్లకు తరలించి మద్యం కుంభకోణం చేయడం,
ధర్మవరం చేనేత కార్మికులను మోసం చేసి అక్రమ గెస్ట్ హౌస్ లలో పేకాటలో డబ్బు గుంజుకోవడం,
ధర్మవరం చెరువులో రైతుల నీటిని ఆపేసి తన వినోదం కోసం బోటు షికార్లు చేయించడం వంటి ఘోరాలు గుర్తు చేశారు.
"మేము ప్రజా సేవకులం. ఎక్కడ అన్యాయం జరిగినా, దౌర్జన్యం జరిగినా, ప్రమాదం జరిగినా - ఎటువంటి సమయాల్లోనైనా ప్రజల కోసం నిలబడుతున్నాం. కానీ కేతిరెడ్డి లాంటి నాయకులు ప్రజల డబ్బు దోచుకుని స్వార్థం కోసం వినియోగించుకున్నారు. సత్యకుమార్ యాదవ్ నాయకత్వం వల్లే ధర్మవరం ప్రజలకు నిజమైన ప్రజాసేవ అందుతోంది" అని హరీష్ బాబు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర, శ్యామ్ రావు, మైనార్టీ నాయకులు నబి రసూల్, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, పోతుకుంట రాజు, శారదమ్మ, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు

## రికార్డ్ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం,సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో రికార్డు స్థాయిలో సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఎమ్మెల్యే దగ్గుపాటి పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మొత్తం 79 మందికి 79 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం వంటి వెనుకబడిన ప్రాంతంలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఆరోగ్యం విషయంలో డబ్బు ఖర్చు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. అందుకే చంద్రబాబు 2024 లో ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అనంతపురాన్ని ప్రత్యేక దృష్టితో చూస్తున్నారని అన్నారు. తాము అడిగిన వెంటనే ఏ సాయం అయినా చేస్తున్నారని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో ప్రతి ఫైల్ కు వెంటనే అమోద ముద్ర వేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 2కోట్ల 60 లక్షల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిందన్నారు. ఇందులో ఎక్కువగా ముస్లిం మైనార్టీలకే సాయం అందినట్లు చెప్పారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఇంత పెద్దన ఇంత పెద్ద ఎత్తున సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## ఎన్టీఆర్ సుజల నీటి కేంద్రాన్ని ప్రారంభించిన యం.పి. అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
నార్పల మండలం, గూగూడు గ్రామంలో రూ.15 లక్షల రూపాయల యం.పి. నిధులతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల నీటి వాటర్ ప్లాంట్ ను యం.పి. అంబికా లక్ష్మీనారాయణ మరియు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు. కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే.బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. గంటకు 2 వేల లీటర్ల నీటిని సరఫరా అవుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జల్ జీవన్ పథకం కింద ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. యం.పి. నిధులు కేటాయించి, నీటి సమస్య పరిష్కారం చేసిన యం.పి. అంబికా లక్ష్మి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన నీటి కేంద్రాన్ని గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేయగా వాటి మరమ్మతులు కు చర్యలు చేపట్టాలని,యం.పి. నిధులు మంజూరు చేస్తామని యం.పి. అంబికా లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. ఆ తర్వాత ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన 7 లక్షల రూపాయల సీసీ రోడ్డు ను ప్రారంభించారు. అలాగే ప్రజల నుండి వివిధ సమస్యలు పై అర్జీలు స్వీకరించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి వర్షం పడినప్పుడు నీరు కారుతోందని గ్రామస్తులు తెలపగా,త్వరలో ఈ సమస్యను పూర్తి పరిష్కరిస్తామని అలాగే నూతన అంగన్వాడి భవనంకు మరియు కుళ్లాయి స్వామి దర్శనానికి వచ్చే ప్రజలకు నూతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని అధికారులను కోరారు. అనంతరం గూగూడు కుళ్లాయి స్వామి వారిని, ఆంజనేయస్వామి ని దర్శనం చేసుకొన్నారు

AP 4PG 09 13 2025 SATURDAY qxp_Layout 1 13-09-2025 06:08 AM Page 2



## ఆర్టీసీ బస్సు బోల్తాపడి గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి



అనంతపురం,సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
రాయదుర్గం నుంచి బెలుగుప్ప మీదుగా అనంతపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు బెలుగుప్ప మండలం నక్కలపల్లి వద్ద మలుపు తీసుకుంటూ పొలాల్లోకి వెళ్లి బోల్తా పడగా, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శా-సనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

– శుక్రవారం రాయదుర్గం నుంచి బెలుగుప్ప మీదుగా అనంతపురం వెళుతున్న రాయదుర్గం డిపోకు చెందిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు నక్కలపల్లి దగ్గర బస్సు మలుపు తీసుకుంటూ పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. బస్సులో 15 మంది ప్రయాణీకులు వెళ్తుండగా, ఒక మహిళా ప్రయాణీకురాలు మరియు కండక్టర్ తీవ్రంగా గాయపడగా, గాయపడిన వారిని బెలుగుప్ప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకుని ప్రమాదఘటనపై మంత్రి డిఎంహెచ్ఓ, ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతూ బస్సు బోల్తా పడి గాయపడిన వారికి మె-రుగైన వైద్యం అందించాలఆదేశించారు

## తోపుదుర్తి భాస్కర్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి కి శుక్రవారం రోజున ఆకస్మికంగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. హైదరాబాదులో ఉన్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విషయాన్ని తెలుసుకొని హుటాహుటిన అనంతపురంలోని భాస్కర్ రెడ్డి నివాసానికి చేరుకొని నివాళులు అర్పించారు. ఒక మంచి నాయకుడు ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అమెరికాలో ఉంటున్న భాస్కర్‌రెడ్డి కూతురు శనివారం రాత్రికి అనంతపురం చేరుకుంటారని ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మరుసటి రోజు ఆదివారం ఉదయం 9 గంటలకు అంత్యక్రియలు ఉంటాయని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు.

## గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చేస్తాం, డి ఈ రవిశంకర్



ఆత్మకూరు, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం లో నీ అన్నీ గ్రామాల్లో ఆర్ డి ఎస్ పథకం కింద కొత్త విద్యుత్ లైన్, పోల్స్ మార్చి 24 గంటలు త్రీఫేస్ కరెంటు ఉండేటట్లు చేస్తున్నానని దీనితో గ్రామాలలో విద్యుత్ సమస్య అనేది ఉండదని అనంతపురం రూరల్ డి ఈ రవిశంకర్ తెలిపారు. శుక్రవారం సాయంకాలం ఆత్మకూరు మండలం పి. సిద్దరాంపురం గ్రామంలో డి ఈ రవి శంకర్ మరియు హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. కొద్దిరోజుల్లో ఎం ఎం హళ్లి గ్రామానికి సపరేట్ ఫీడర్ లాగి రైతులకు సమస్య లేకుండా చేస్తామన్నారు. గృహాలకు విద్యుత్ వినియోగించేవారు ఎక్కువ లోడ్ ఉంటే ఇప్పుడు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని తక్కువ మొత్తంతో అదనపులోడుకు మార్చుకోవచ్చు అన్నారు. వీటితోపాటు గృహాలకు సోలార్ బిగించుకుంటే విద్యుత్ బిళ్ళలు అనేటివి రావు అన్నారు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ అనే పథకం చేపట్టింది గ్రామస్తులు తమ గృహాలకు బిగించుకోవాలనుకుంటే విద్యుత్ సిబ్బందిని కలిసే గృహానికి ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు విద్యుత్ శాఖ ఏ ఈ దాస్, లైన్ ఇన్స్పెక్టర్ ఫక్రుద్దీన్ విద్యుత్ సిబ్బంది సిద్దరాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్ కు ఘన సన్మానం,



మడకశిర, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మడకశిర పట్టణానికి చెందిన భక్తర్ ను కూటమి ప్రభుత్వం నియమించడంతో శుక్రవారం పట్టణంలోని ఒకటవ వార్డు శివాపురం కౌసర్ మసీదు మత పెద్దలు మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ భక్తర్ కు పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . అనంతరం భక్తర్ తో పాటు వచ్చిన మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కౌన్సిలర్ ఉమా శంకర్, మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్ ,పట్టణ అధ్యక్షుడు నాగరాజు, పట్టణ కార్యదర్శి తిమ్మరాజు, లకు కౌసర్ మసీదు ముతవల్లిలు అజ్మతుల్లా,ముస్తఫా .మాజి కో ఆప్షన్ మెంబర్ రహంతుల్లా, మత పెద్దలు తదితరులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ భక్తర్ మాట్లాడుతూ:– కూటమి ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా మైనార్టీ పెద్దలకు, పట్టణంలోని మైనార్టీ మత పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మైనార్టీ మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ





యాడికి, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని యాడికి మేజర్ పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి శుక్రవారం విచారణ చేపట్టారు. గత నెల 11వ తేదీన అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో యాడికి మండల సిపిఐ నాయకులు యాడికి పంచాయతీలో పనులు చేయకుండా బిల్లులు వేసుకొని నిధులు దుర్వినియోగం చేశారని, బిల్లులు తయారు చేసిన వారితో పాటు వాటిని ఆమోదించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డిఎల్పిఓ విజయలక్ష్మి ఫిర్యాదుదారులతోపాటు సర్పంచ్ పందు అనురాధ, ప్రస్తుత ఇంచార్జి పంచాయతీ అధికారి శశికళ, అప్పటి పంచాయతీ ఈవో అశ్వర్థ నాయుడు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్రతో సమావేశమై నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపారు. ఈ విచారణలో సేకరించిన వివరాలను ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని డి ఎల్ పి ఓ తెలిపారు. ఈ విచారణలో ఫిర్యాదుదారులైన సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ సిపిఐ సీనియర్ నాయకుడు గరిడీ శివన్న పాల్గొన్నారు

## మండలంలో ఎక్కడైనా ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎంపీడీవో భాస్కర్



శింగనమల,సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
మండల వ్యాప్తంగా దుకాణాలు, హోటళ్లలో ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించకూడదన్నారు. ప్రస్తుత సమాజంలో ప్లాస్టిక్ను ఎక్కువగా ఉపయోగి స్తుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నాం "న్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్లాస్టిక్ వాడటం తగ్గిం చాలన్నారు. దీనికితోడు మండలాలు, గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రదేశాలో ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయన్నారు. వాటిని నియంత్రించక పోతే మానవజాతికి మనుగడే ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఇకనుంచి మండలంలో ఎక్కడైనా హోటళ్లు, టీస్టాళ్లు, దుకాణాల వద్ద ప్లాస్టిక్ గ్లాసులు వాడినా, ప్లాస్టిక్ కవర్లు ఎక్కడపడితే వేసినా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానా విధిస్తామని ఎంపీడీవో.భాస్కర్హెచ్చరించారు. హోటళ్లు, టీస్టాళ్లు, దుకాణాల నిర్వాహకులు ప్రత్యేకంగా బుట్టలు ఏర్పాటు చేసుకుని వ్యర్థాలను అందులో వేసుకుని పంచాయతీ కార్మికులకు అందజేయాలన్నారు. అలాగే కూరగాయలు, నిత్యావసర సరుకులు తీసుకునేటప్పుడు కూడా ప్లాస్టిక్ కవర్లను ఎక్కువగా వాడుతున్నారన్నారు. ప్రజలు కూరగాయలు కొనేటప్పుడు దుకాణాలకు ఇకనుంచి వెళ్లేటప్పుడు బ్యాగు చేత పట్టుకుని వెళ్లాలని సూచించారు. ప్లాస్టిక్ తో తయారయ్యే బ్యాగులు, గ్లాసులు, కవర్లు వాడకూడదన్నారు. ఎవరైనా దుకాణదారులు ప్లాస్టిక్, కవర్లు, గ్లాసులు, ప్లాస్టిక్ వస్తువులు అమ్మినట్లయితే సంబంధిత దుకాణాలు, టీస్టాళ్లను సీజ్ చేసి.పంపుతామని హెచ్చరించారు.

## శింగనమల జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



శింగనమల,సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ అధర్వంలో సింగనమల గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో హెచ్ఐవి ఎయిడ్స్ పై ఐ.ఈ. సి. క్యాంపెయిన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ వారి ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ. ఈ. సి. క్యాంపెన్ యొక్క ఉద్దేశం గురించి సింగనమల సిహెచ్సి కౌన్సిలర్ వెంకటపతి మరియు ప్రిన్సిపల్ జి కవిత మేడం మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై సుఖవ్యాధులు క్షయ వ్యాధి డ్రగ్స్ మాదకద్రవ్యాల పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపించదు హెచ్.ఐ.వి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి హెచ్.ఐ.వి ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అలవాటుకుదూరంగా ఉండాలని అన్నారు హెచ్.ఐ.వి ఎయిడ్స్ యాక్ట్ 2017 ఏ.ఆర్.టి మందులు ఏపీశాక్స్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించిన తో తెలిపారు. అలానే హెచ్.ఐ.వి ఎయిడ్స్ కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేడమ్ డి ఆర్ జి కవిత అలాగే లెక్చరర్స్ జి డి కె సుప్రియ మేడం జి చంద్రశేఖర్ సార్ కే ఎలిజిబెత్ కె గౌస్య బాను మేడం ఈ శ్యామల మేడం కె సతీష్ కుమార్ కె హాజీ పీర్ చాంద్ భాషా సార్ అలాగేలింక్ వర్కర్స్ పి విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## తాడిపత్రి నందలపాడులోని మోడల్ స్కూల్ నందు మహిళల సాధికారత ప్రత్యేక పథకం సంకల్ప్ అవగాహన కార్యక్రమం





తాడిపత్రి, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
మిషన్ శక్తి అనేది మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రత్యేక మహిళా సాధికారత పథకం. దీని ముఖ్య ఉద్దేశం దేశంలోని మహిళలకు సురక్షణ ,రక్షణ ,సంక్షేమం మరియు సాధికారత కల్పించడం. వివిధ మహిళా సంక్షేమ పథకాలను సమన్వయం చేసి ఒకే వేదికపై అందించడం.మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తాడిపత్రి నందు పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు సెప్టెంబర్ 2 వ తేదీ నుండి 12వ తేదీ వరకు వివిధ అంశాలపై అనగా పిసిపిఎన్డిటి యాక్ట్ , లింగ నిష్పత్తి,లింగ వివక్షత, సెక్సువల్ రీప్రొడక్టివ్ హెల్త్ ,పోష్ యాక్ట్, పోస్కో యాక్ట్ , షీ బాక్స్,స్కిల్ ప్రోగ్రామ్స్ ,హెల్త్ అండ్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్స్ వీటన్నిటిపై ప్రతిరోజూ క్యాలెండర్ వైస్ గా అవగాహన కల్పించడం జరిగినది.

ఈ కార్యక్రమము నందు సిడిపిఓ శ్రీమతి ఎస్ సాజిద బేగం, ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి లావణ్య, సూపర్వైజర్స్ శ్రీమతి పి ఉమాదేవి శ్రీమతి కె రామలక్ష్మి శ్రీమతి బి లక్ష్మీదేవి, మరియు అంగన్వాడీ కార్యకర్తలు శ్రీమతి శంకరమ్మ, శ్రీమతి ముంతాజ్, శ్రీమతి సురేఖ, శ్రీమతి లలిత, శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ, శ్రీమతి హైమావతి, శ్రీమతి పర్వీన్ శ్రీమతి తేజేశ్వరి హాజరైనారు.

## విశాలాక్షి సేవా సంస్థ ఆధ్వర్యంలో జెడ్ ఈ డి పథకంపై అవగాహన





యాడికి, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల పురోగతి లక్ష్యంగా కేంద్రము జెడ్ ఈ డి (జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్) పథకాన్ని ఏర్పాటు చేసిందని యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనం నందు విశాలాక్షి సేవా సంస్థ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు గణేష్, రాజేష్, షేక్షావలి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం జెడ్ ఈ డి అభ్యాసాలపై అవగాహన కల్పించి కాంస్య వెండి బంగారం వంటి మూడు ధ్రువీకరణ స్థాయిలను అందిస్తుందని, ఎం ఎస్ ఎం ఈ లు జెడ్ సర్టిఫికేషన్ ద్వారా నాణ్యత ఆదాయం మరియు అంతర్జాతీయ మార్కెట్ ప్రయోజనాలను పొందవచ్చని, ధ్రువీకరణ పొందిన వారికి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు సబ్సిడీలు బ్యాంకుల నుండి రుణ సదుపాయం సులభత-రముగా లభిస్తుందని తెలిపారు. జెడ్ ఈ డి ధ్రువీకరణ పత్రం కోసం 99664 84146, 9959 62 1615 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి, విశ్వనాథ్, చింతా ఓబుల కొండయ్య, దాసరి కృష్ణ, చారుగుండ్ల చెన్నప్ప, చింతా వెంకటయ్య, వసంతం బ్రదర్స్, రంగారెడ్డి, సుధాకర్, జనా తదితరులు పాల్గొన్నారు

## సాకే శంకర్ తల్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వై.మధూ సుధన్ రెడ్డి



అనంతపురం,సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
అనంతపురం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్ గారి తల్లి సాకే లక్ష్మమ్మ గారు వైద్య చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందడం పై ఆదర్శనగర్ లోని వారి స్వగృహం నందు అనంతపురం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వై.మధూ సుధన్ రెడ్డి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ (కేకేసి) రాష్ట్ర కార్యదర్శి %డ% డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బెస్త రామాంజనేయులు, నాయకులు నరసింహా రెడ్డి షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ మరియు కుష్టు వ్యాధి పై వైద్య పరీక్షల నిర్వహించిన సిహెచ్ఓ చంద్రకళ



కూడేరు, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని గొటుకూరు పంచాయతీ లెప్రసీస్ కాలనీ నందు శుక్రవారం రోజున కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.చంద్రకళ వారి సిబ్బందితో కలిసి లెప్రసీ సెంటర్ నందు క్యాన్సర్ వ్యాధి పై వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిపై అవగాహన కల్పించారు మనిషిలోని క్యాన్సర్ వ్యాధి యొక్క లక్షణాలు సులభంగా గుర్తించవచ్చని అలాగే ఆకలి తగ్గడం, బరువు తగ్గిపోవడం, నో జ్వరం రావడం, శరీరంపై చిన్న చిన్న కద్దలు ఏర్పడడం లాంటివి నిర్ధారించి తొలి దశలోనే వైద్యం చేయించుకుంటే క్యాన్సర్ అంత పెద్ద ప్రమాదకరమైనది ఏమీ కాదని ఆమె అన్నారు. అదేవిధంగా లెప్రసీ కాలనీ నందు కుష్టి వ్యాధిపై వైద్య పరీక్షలు నిర్వహించి బాధితులకు బ్యాండేజ్, పూత మందులను పంపించేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.చంద్రకళ , ఏఎన్ఎం వసుంధర, ఆశలు పెద్దక్క,రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఇక లేరు..!



అనంతపురం, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
అనంతపురం ఉమ్మడి అనంతపురం జిల్లాలో జెడ్పీ చైర్‌పర్సన్‌గా పని చేసిన తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి స-తీమణి తోపుదుర్తి కవితమ్మ
కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం కొనసాగిన తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి
వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్ వెంట నడిచిన తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు
తోపుదుర్తి భాస్కర్‌రెడ్డితో మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ఆత్మీయ అనుబంధం, భాస్కర్‌రెడ్డి మరణవార్తతో తీవ్ర విషాదంలో అనంత వెంకటరామిరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి

## తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతికి జేసీ ప్రభాకర్ రెడ్డి సంతాపం



అనంతపురం, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతి పట్ల తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.... పార్టీలకు అతీతంగా అందర్నీ ఆప్యాయంగా పలకరించే భాస్కర్ రెడ్డి మృతి అనంత రాజకీయాలలో దురదృష్టకరమైన రోజుగాఆయన అభివర్ణించారు...

## బుల్లసముద్రం హెడ్మాస్టర్ విశ్వనాధ్ కి సన్మానం



మడకశిర, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
బుల్లసముద్రం హెడ్మాస్టర్ విశ్వనాధ్ సార్ నీ ఘనంగా సన్మానించడం జరిగింది కారణం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు వచ్చినందుకు గాని బుల్లసముద్రం గ్రామ ప్రజలు ఉపాధ్యాయ బృందం మరియు అతని అభిమానులు అందరూ కలిసి ఈరోజు హై స్కూల్ వాతావరణం నందు అంగరంగ వైభవంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం సార్ కుమారుడు వినీల్ కుమార్ మరియు కుమార్తె హర్షిని ఇద్దరు రెండు లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధికి విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం నందు మాజీ సర్పంచ్ జైపాల్ ప్రభాకర్ సంజీవప్ప నాగేంద్ర విద్యా కమిటీ చైర్మన్ కృష్ణప్ప బిజెపి నాయకులు చంద్రప్ప లింకప్ప జనసేన నాయకులు నాగార్జున నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు బోల్తా ముగ్గురికి గాయాలు



ఉరవకొండ, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)
రాయదుర్గం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నక్కలపల్లి, బెలుగుప్ప గ్రామాల మధ్య శుక్రవారం బోల్తా పడింది. వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు నల్లరేగడ నేలలో బస్సు కంట్రోల్ కాలేదని అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తెలిపారు. కండక్టర్ రమేష్ తో పాటు మరో ముగ్గురు గాయాలకు గురయ్యారు. ఆర్టీసీ బస్సు స్టీరింగ్ సరిగా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని కండక్టర్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరు మరణించకపోవడంతో ఆర్టీసీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

AP 4PG 09 13 2025 SATURDAY qxp_Layout 1 13-09-2025 06:08 AM Page 3



# వైసిపి నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మృతి

కూడేరు, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తోపుదుర్తి గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి శుక్రవారం రోజు సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో సవేరా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూశారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి హుటాహుటిన తోపుదుర్తి భాస్కర్ రెడ్డి నివాసానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఆకస్మిక మరణం వైయస్సార్ పార్టీ తీరని లోటుని వై.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఈరోజు ప్రజల మధ్య లేకపోవడం చాలా బాధాకరమని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తోపుదుర్తి భాస్కర్ రెడ్డి స్నేహభావం గల ఒక మంచి మనిషి ప్రజల పట్ల ఆప్యాయంగా పలకరించే నాయకుడు రాజకీయ పార్టీలకు అతీతంగా గుండె ధైర్యంతో ప్రజలకు సేవలు అందించిన ఒక ఉత్తమ నాయకుడు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి పేరు వింటేనే మొదటిగా గుర్తు వచ్చేది (కాంగ్రెస్) కాంగ్రెస్ హయాంలో భార్య తోపుదుర్తి కవితమ్మ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా ఉన్న కాలంలో భర్త తోపుదుర్తి భాస్కర్ రెడ్డి జిల్లాని తనదైన శైలిలో అభివృద్ధి కి పరుగులు పెట్టించిన నాయకుడని. దాంతో జిల్లాలోని ఎంతోమంది ప్రజల గుండెల్లో మరువలేని నాయకుడుగా సుస్థిర స్థానాన్ని



సంపాదించుకున్నారని ఆయన అన్నారు. భాస్కర్ రెడ్డి అంటేనే అటు కాంగ్రెస్, ఇటు వైఎస్ఆర్సిపి లో ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడగా ఎదిగారని పిలిచిన వెంటనే పలికే నాయకుడు, అందరికీ ఆపద్బాంధవుడు.. ఏ కష్టం వచ్చినా పదవి ఉన్నా లేకున్నా నేనున్నానంటూ జిల్లాలోని ప్రజలకు భరోసా కల్పించిన గొప్ప నాయకుడు ఇటీవల కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి అత్యంత సన్నిహితంగా ఉంటూ వైసీపీలో సీనియర్ నాయకుడుగా క్రమశిక్షణకు మారుపేరుగా ప్రజల గుండెల్లో ప్రత్యేకమైన గుర్తింపును పొంది జిల్లాలోని మరువలేని నాయకుడిగా ఎదిగారని ఆకస్మికంగా గుండెపోటు రావడంతో అలాంటి మంచి నాయకుడు ప్రజల మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

# జిల్లా ప్రజల ప్రేమ, అభిమానాలు మరువలేనివి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)

జిల్లా ప్రజల ప్రేమ, అభిమానాలు మరువలేనివని, జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.

శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలో ఉద్యానవనం, పరిశ్రమల ఏర్పాటు, జాతీయ రహదారులు, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధి అవకాశాలు పెరిగి, జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.



తన పదవీకాలంలో ప్రజల సహకారం, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మద్దతుతో అభివృద్ధి పనులను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లగలిగానని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది మాట్లాడుతూకలెక్టర్ ఆధ్వర్యంలో పని చేయడం తమకు అదృష్టమని, విధి నిర్వహణలో పూర్తి సహకారం, ప్రోత్సాహం అందించారని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధురా రెడ్డి మాట్లాడుతూకలెక్టర్ టీఎస్ చేతన్ వద్ద పనిచేయడం ద్వారా ఎంతో నేర్చుకున్నానని, ఆయన మరికొంతకాలం జిల్లాలో కొనసాగి ఉంటే బాగుండేదని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కలెక్టర్ అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.

మాజీ మంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు విశేషమైన సేవలు అందించిన కలెక్టర్ టీఎస్ చేతన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల వరకు పనిచేసి ఉంటే బాగుండేదని, అయితే ఉద్యోగుల బదిలీలు సహజమని అన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, మహేష్, ఇన్‌ఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విజయవాడలో జరుగు జనగణ, కులగణ రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

## చేతి వృత్తి దారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య పిలుపు

అనంతపురం, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)

రాష్ట్రంలో జనగణన లో కులగణను చేపట్టాలని,స్థానిక సంస్థల్లో బిసీలకు రిజర్వేషన్లను పెంచాలని, తెలంగాణ మాదిరిగా స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 14న విజయవాడలో గాంధీనగర్, హెూటల్ ఐలాపురం ప్రక్కన,శ్రీ రామ ఫంక్షన్ హాల్ నందు జరిగే రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో బిసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బిసీలు కోల్పోయారన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టడం వల్ల ఏ ఏ కులాలు ఎంతమంది ఉన్నది లెక్క తేల్చిందన్నారు. అందుకనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని తదుపరి గవర్నర్ ను కలిసి ఆమోదించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనగణనలో



కుల గణాలను చేపడతామని ప్రకటించిందన్నారు. తమది డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ బీసీ ప్రభుత్వమని జపం చేస్తూనే మరోవైపు కులగణన ను చేపట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కులను సాధించుకోవడానికి సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన విజయవాడలో శ్రీరామ ఫంక్షన్ హాల్ లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతం గా బిసి కులాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశానికి చేతివృత్తిదారులు పెద్ద సంఖ్య లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులుసి నాగప్ప, గీత పనివాళ్ల సంఘం జిల్లా కార్యదర్శి ఈడిగ రఘు, ఐలమ్మ కాలనీ కార్యదర్శి యూసి నాగరాజు, నగర అధ్యక్షులు టిసి భూషణ, ఆటో ఆది, వడ్డే రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి క్వాంటమ్ వాలి హ్యాకథాన్ సత్తా చాటిన జె యన్ టీ ఏ. విద్యార్థులు

అనంతపురం, సెప్టెంబర్ 12 (అనంత ప్రభ)

అనంతపురం జె యన్ టీ యు అనంతపురం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో %-% 2025 అమరావతి క్వాంటమ్ వాలి హ్యాకథాన్ సెమీ ఫైనల్ పోటీలలో జె.ఎన్.టి.యూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఈ సెమీఫైనల్ ఉత్సవాలకు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ గారు మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ అనేది కొత్తగా మొదలైన ఒక పరిశోధనాంశం అని, దీనిని విద్యార్థులంత సద్వినియోగం చేసుకొంటూ మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. జె యన్ టీ యు ఏ. అనంతపురం క్వాంటం టెక్నాలజీ కి సనబంధించి కోర్సులను సిలబస్ లో భాగానగా చేర్చడం తో పాటు, మైనర్ డిగ్రీ ని కుడా అందిస్తున్నారని, విద్యార్థులంత క్వాంటం టెక్నాలజీ పై అవగాహన పెంచుకొని భవిష్యత్ లో అవకాశాలను అందిపుచ్చుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపుమిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాంటం మెషిన్ ని 6000 కోట్లు నిధులతో స్థాపించారని, దీనికి అనుగుణంగా గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు 1000 కోట్ల ప్రారంభ నిధులతో అమరావతి క్వాంటం వ్యాలిని ప్రరంబించారని తెలిపారు. ఐబీమ్ కంపెనీ 133 క్వాబిట్ క్వాంటం కంప్యుటను నిర్మంచి, ప్రభ్వ రంగ సంస్థలకు మరియు యూనివర్సిటీ విద్యార్థులకు, అధ్యాపకులకు ఉచిత కంప్యూటింగ్ హౌర్స్ ను పరిశోధనా నిమిత్తం అందించడాని కై ముందుకు వచ్చిందని తెలిపారు. ఈ క్వాంటం టెక్నాలజీని విద్యార్థులందరికీ పరిచయం చేసే ఉద్దేశ్యంతో అప్పచే అమరావతి క్వాంటమ్ వాలి హ్యాకథాన్ -2025 ను మొదలు పెట్టారు. దీనిలో భాగంగా సమీ ఫైనల్ జె.యన్.టీ.యు అననంతపుములో నిర్వహించారు. ఉమ్మడి



కర్నూలు మరియు అనంతపురం జిల్లాల నుండి వివిధ డిగ్రీ మరియు ఇంజినీరింగ్ కళాశాలల నుండి టాప్-2 జట్లు పాల్గొనడం జరిగినది. మెం-ంత్తం 19 జట్లు ఆళోణ్ణాఈంఈ తెలిపారు.మొత్తం పది విభాగాలలో పోటీలు జరిగాయి గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి గా 10,000/- రూపాయలు రెండవ బహుమతిగా 5,000/- రూ-పాయలు మరియు వాటితో పాటు రిజిస్ట్రార్ గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందించడం జరిగినది. ప్రతి జట్టు నుండి నైపునమున్న ప్రోగ్రామర్ ను ఎంచుకొని, వారికి ఐబీమ్ క్వాంటం ల్యాబ్స్ నలో మరింత మెరుగైన శిక్షణ ఇస్తుందని తెలిపారు.

గెలుపొందిన విద్యార్థులు క్రింది విధంగా లిస్టు క్రింది విధంగా ఉన్నది

ఎస్.నెంబర్.బహుమతి పేరు టీమ్ కళాశాల పేరు

01.మొదటి ఆచార్య కె. మాధవి మరియు టీమ్ సిలికాన్ జె.ఎన్.టి.యు. అనంతపురం ఇంజినీరింగ్

02 మొదటి ఆచార్య కె. మాధవి మరియు టీమ్ ఏంటగాలే దేవ్ జె.ఎన్.టి.యు. అనంతపురం ఇంజినీరింగ్

03 మొదటి ఎన్. పల్లవి మరియు టీమ్ హేక్తాన్ వారియర్స్ శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ %ఁ% టెక్నాలజీ అనంతపురం

04 మొదటి బుక్కిటి ప్రణవ్ సాయి మరియు టీమ్ బ్లాక్ బస్టర్స్లుల్ల రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కర్నూల్

05 మొదటి పి. చరణ్ మరియు టీమ్ సిల్వర్ టైటాన్ సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజ్, క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూల్

06 మొదటి ఎస్. రామస్వామి మరియు టీమ్ ఏంటంగిల్డ్ ఎక్సప్లరర్స్ శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ అఫ్ హైయ్యర్ లర్నింగ్

07 మొదటి కె. గంగాశ్రీ సిల్వర్ టైటాన్ సిల్వర్ జూబ్లీ గవర్నమెంట్ కాలేజ్, క్లస్టర్ యూనివర్సిటీ, కర్నూల్

08 మొదటి ఎ న్ . బసిద్ వాష్నేరం వారియర్స్ రాయలసీమ యూనివర్సిటీ , కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్

రెండవ బహుమతి

1 రెండవ ఆర్. రిశిక్ మరియు టీమ్ బోహార్ ల్యాబ్ శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ అఫ్ హైయ్యర్ లర్నింగ్

02రెండవ బి. సనియా మరియు టీమ్ క్వాంటుం స్పరన్స్ సట్ జాన్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ

03 రెండవ యు. భారతి మరియు టీమ్ మేడం కరియ టీమ్ కేవీర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్స్ (ఏ) క్లస్టర్ యూనివర్సిటీ కర్నూల్

04రెండవ ఎం. హర్షిత మరియు టీమ్ లూమినౌస్ జి. పుల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ కర్నూల్

పై విధంగా బహుమతులు ఇవ్వడం జరిగినది


ఈ కార్యక్రమంలో కన్వీనర్ డి యఫ్ డి ఐ సి, ఆచార్య సి. శోభాబిందు , కోఆర్డినేటర్స్ ఆచార్య కే. మాధవి , ఆచార్య ఆర్. రాజశేఖర్ మరియు ఆచార్య ఎ.పి. శివ కుమార్ గారు, పాల్గొన్నారు. అప్పచే అడ్వైజర్ గా డాక్టర్ రాజేంద్ర వ్యవరించారు. సీనియ ఆచార్యులు ఆచార్య ఎ. ఆనందరావు గారు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి గారు, కంప్యూటర్ సైన్సు విభాగ ఆచార్యులు, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు







# ఈ కాండం రసం తాగితే.. యూరిక్ యాసిడ్ సమస్య తగ్గుతుంది..!



ఈ రోజుల్లో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోంది. శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగితే... అది సాధారణంగా కాలి బొటనవేలి ఎముకల మధ్యనో లేదా ఏ మోకాలు ప్రాంతంలోనో ఓ స్ఫటికంగా రూపొందుతుంది. అక్కడి ఎముకలతో ఒరుసుకుపోతూ.. తీవ్రమైన నొప్పి వస్తుంది. దీన్నే గౌట్ సమస్య అంటారు. మనం తీసుకునే ఆహారంలోని ప్యూరిన్స్ విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగినా, విసర్జన సరిగా జరగకపోయినా అది రక్తంలో నిలిచిపోయి గౌట్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలం యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా ఉంటే.. గుండె, మూత్రపిండాలు, కాలేయం వంటి అవయవాలపై దుష్ప్రభావం చూపుతుంది.

యూరిక్ యాసిడ్ సమస్యకు చెక్ పెట్టడానికి ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని స్థాయిలు తగ్గించడానికి మెడిసిన్స్ కూడా ఉన్నాయి. అయితే, మీరు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి.. ఆయుర్వేద నివారణలు కూడా ప్రయత్నించవచ్చు.

తిప్పతీగ..

ఆయుర్వేదంలో వాడే అద్భుతమైన ఔషధ మొక్క తిప్పతీగ. సంస్కృతంలో దీన్ని అమృతవల్లి అంటారు. అంటే మరణం లేకుండా చేసేదని అర్థం. దీని ఆకులు, కాండం, పువ్వు, వేరు, విత్తనం... ఇలా మొక్క మొత్తం ఔషధగుణాలు నిండి ఉంటాయి. ఇందులో మినరల్స్, లవణాలు ఎక్కువగా ఉంటాయి. దీని ఔషధ గుణాలు చాలావరకు కాండం, ఆకుల్లో ఉంటాయి. ఈ సమర్థమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. తిప్పతీగ యూరిక్ యాసిడ్, గౌట్ సమస్యకు చెక్ పెట్టడానికి అద్భుతమైన మూలిక, ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేతుంది.

తిప్పతీగ కాండం నుంచి సేకరించిన రసం.. గౌట్ సమస్యకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుందని 2017లో జరిపిన ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఎందుకంటే ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేస్తుంది.

ఈ లాభాలు ఉంటాయి..


తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ స్పాస్మోడిక్, యాంటీ అలెర్జిక్, యాంటీ హెచ్ఐవి, యాంటీకాన్సర్ గుణాలు మెండుగా ఉంటాయి. కామెర్లు, మూత్ర సమస్యలు, చర్మ వ్యాధులు, మధుమేహం, రక్తహీనత, ఇన్ఫ్లమేషన్, అలర్జీలు.. ఇలా అనేక సమస్యల నివారణలో ఈ తీగని వాడతారు. తిప్పతీగ ఆకులతో చేసిన అరటీస్పూను పొడిని ఉదయం, రాత్రి భోజనం తరవాత నీళ్లలో కలిపి తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. దీని ఆకులలో ప్రొటీన్, కాల్షియం, ఫాస్పరస్, ఫ్లేవనాయిడ్లు, ఆల్కలాయిడ్స్ , గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. డెంగీ, అలర్జీతో వచ్చే జ్వరాలన్నింటికీ తిప్పతీగ మంచి మెడిసిన్‌లా పని చేస్తుంది. కాడలతో సహా దీని ఆకుల్ని మెత్తగా నూరి, నీళ్లలో కలిపి జ్యూస్ / టీ రూపంలో ఖాళీ కడుపుతో తాగితే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

ఎలా తీసుకోవాలి..?

తిప్పతీగ తాజా ఆకులు, కాండం తీసుకోని వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే గ్రైండ్ చేసి 1 గ్లాసు నీళ్లలో వేసి సగం అయ్యేవరకు మరిగించాలి. ఆ తర్వాత దీన్ని ఫిల్టర్ చేసి తాగొచ్చు.

తాజా తిప్ప తీగను ఆకులతో పాటు దంచి, రసం తీసి తాగొచ్చు. ఎండించి పొడి రూపంలోనూ తీసుకోవచ్చు. చెంచాడు చూర్ణాన్ని వేడినీటిలో కలిపి గానీ కషాయంగా కాచుకొని గానీ తాగొచ్చు. కాండం, ఆకుల రసమైతే పావు కప్పు నుంచి అర కప్పు వరకు తీసుకోవచ్చు.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?




సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com